ప్రజాశక్తి

గురువారం 29 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ప్రభుత్వ పాఠశాలల్లో

తగ్గిన ప్రవేశాలు

విద్యార్థులకు శరాఘాతంగా విద్యా సంస్కరణలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

విద్యా రంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు శరాఘాతంగా మారాయి. ఈ సంస్కరణలు ఈ ఏడాది ప్రవేశాలపైన ప్రభావం చూపాయి. గతేడాదితో పోలిస్తే...ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గిపోవడమే దీనికి నిదర్శనంగా నిలుస్తోంది.

కృష్ణాజిల్లాలో గత విద్యా సంవత్సరంలో 2,28,071 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు 2,05,181 మంచి విద్యార్థులు మాత్రమే అడ్మిషన్లు తీసుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే 22,890 మంది తగ్గిపోయారు. ఆగస్టు వరకు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లకు అవకాశం ఉన్నా... ఇప్పటికే తరగతులు ప్రారంభం కావడంతో ఇకపై ప్రవేశాలు స్వల్పంగానే ఉంటాయని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది జరిగిన 3, 4, 5 తరగతులను కిలోమీటరులోపు ఉన్న హైస్కూళ్లలో ప్రభుత్వం విలీనం చేసింది. దీనికితోడు అధికారులు ముందుగా పకటించిన అకడమిక్ కేలండర్‌ను ఇష్టారాజ్యంగా మార్చేశారు. ముందస్తు ప్రణాళితో ఒక్క పరీక్షా నిర్వహించకుండా ఉపాధ్యాయులను, విద్యార్థులను గందరగోళానికి గురిచేశారు. దీనికితోడు ఉపాధ్యాయుల సంఖ్య కుదించారు. ప్రమోషన్లు, బదిలీల అనంతరం ఉమ్మడి (మిగతా 6లో)

ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత విద్యుత్‌లో

కోత



- సాకులు చెప్పి రాయితీ నిలిపివేత
- ఆరు నెలలుగా సచివాలయాలు, కరెంటు ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న వినాశకర విద్యుత్ సంస్కరణలతో వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం పెరుగుతోంది. ఈ క్రమంలోనే ఎస్‌సి, ఎస్‌టిలకు 200 యూనిట్ల వరకు ఇచ్చే ఉచిత విద్యుత్ వినియోగానికి సంబంధించి కోత పెడుతోంది. దీంతో పేద ఎస్‌సి, ఎస్‌టిలు సైతం వందలాది రూపాయల మేర బిల్లులు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికితోడు వారు జగజ్జీవన్ జ్యోతి పథకానికీ దూరమవుతున్నారు.

కృష్ణాజిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించిన 83,216 మంది ఎస్‌సి, ఎస్‌టిలు గతంలో ప్రభుత్వం ఇచ్చిన రాయితీతో లబ్ధిపొందారు. గత ఏడాది మే, జూన్‌లలో ఆయా సామాజిక వర్గాలకు సంబంధించిన కాలనీల్లో నివసించే ఎస్‌సి, ఎస్‌టిలకు మాత్రమే పథకాన్ని వర్తిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో 9,007 కుటుంబాలు ఈ పథకానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. దీనిపై రాష్ట్రవ్యాప్తం గా వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం వెనక్కి (మిగతా 6లో)

బిల్లు కట్టకుంటే కరెంటు రాదంటున్నారు

చప్పిడి రత్నకుమారి, పంబలగూడెం, మచిలీపట్నం

రోజూ పనికి వెళితేనే మా కుటుంబ జీవనం సాగుతుంది. గతంలో ఉచిత విద్యుత్ ఇచ్చారు. అయితే ఇప్పుడు కాలనీకి వెలుపల ఉంటున్నామనే పేరుతో కొద్ది నెలల క్రితం నిలిపివేశారు. కుల ధృవీకరణ పత్రాలు అడిగితే ఇచ్చాం. సచివాలయాలకు, కరెంటు ఆఫీసులకు వెళ్లి ఉచిత విద్యుత్ అడుగుతుంటే వాడుకున్న కరెంటుకు బిల్లు కట్టలేరా అంటున్నారు. బిల్లు కట్టకుంటే కరెంటు రాదంటున్నారు. రాయితీ ఇవ్వకపోవడంతో మే బిల్లు రూ.465 చెల్లించాల్సి వచ్చింది.

మహామనిషికి అశ్రునివాళి

కీ॥శే॥ శ్రీ ఉప్పాల రామ్‌ప్రసాద్ గారు

Ex. ఛైర్మన్ DCMS కృష్ణాజిల్లా.

మంచితనం, మానవత్వం, దాతృగుణం అణువణువునా మూర్తీభవించిన మహామనిషి, ఎప్పుడూ చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలుకరించే మానవతామూర్తి కీ॥శే॥ ఉప్పాల రామ్‌ప్రసాద్ గారి మరణం మాకు తీరనిలోటు... దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో...

భార్య : ఉప్పాల నాగమణి

సోదరులు
ఉప్పాల నెహ్రూ - రాజకుమారి
Ex. జెడ్‌పిటిసి, పెడన
ఉప్పాల శ్రీనివాసరావు (వాసు) - ఉమ

అక్క - బావ
కొండవీటి విజయలక్ష్మి - నరసింహారావు

సోదరుల కుమారులు
ఉప్పాల పూర్ణరఘురామ్
ఉప్పాల వినయ్ శ్రీరామ్
ఉప్పాల వెంకట శ్రీరామ్

సోదరుల కుమార్తె :
ఉప్పాల చైతన్య

కుమారుడు - కోడలు
ఉప్పాల రమేష్ (రాము) - హారిక
ఛైర్‌పర్సన్, జిల్లాపరిషత్, కృష్ణాజిల్లా.

కుమార్తెలు - అల్లుళ్లు
కొండవీటి అనూరాధ - రామకృష్ణ
మోతుకూరి అనితకుమారి - శశిభూషణ్

మనుమలు :
వెంకటరామ్‌ప్రసాద్, వైభవ్‌రామ్
దేవి వెంకటశివరామ్ ప్రసాద్

మనుమరాళ్ళు :
గౌరి ప్రియ, దివ్య కౌషిల్
బంధు మిత్రులు మరియు SRD స్టాఫ్

పెదకర్మ : ది.29-6-2023 గురువారం, పెడన మార్కెట్‌యార్డు నందు జరుగును. అన్యధా భావించక కార్డు అందని వారు ఇదే కార్డుగా భావించి హాజరు కాగలరు.

నేడు రాంప్రసాద్ సంస్మరణ సభ

వార్త 6లో

పామర్రులో అమ్మఒడి చెక్కును అందిస్తున్న మంత్రి జోగి రమేష్, చిత్రంలో కలెక్టర్ రాజాబాబు, ఎంఎల్‌ఎలు కైలే అనిల్‌కుమార్, సింహాద్రి రమేష్‌బాబు; విజయవాడలో చెక్కు అందిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్‌ఎలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు తదితరులు

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

- అమ్మఒడి పంపిణీలో మంత్రి జోగి రమేష్
- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 3,00,120 మంది తల్లుల ఖాతాల్లో రూ.450.18 కోట్లు జమ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ : విద్యారంగంలో జగనన్న విప్లవాత్మకమైన మార్పులు తేవడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో జగనన్న అమ్మఒడి నాలుగో విడత కార్యక్రమాన్ని ప్రారంభించి బటన్ నొక్కి తల్లుల ఖాతాలలో నగదును జమ చేశారు. ఈ సందర్భంగా కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 3 లక్షల 120 మంది తల్లుల ఖాతాల్లో రూ.450.18 కోట్లను అమ్మఒడి పథకం కింద జమ చేశారు. దీనిలో భాగంగా కృష్ణాజిల్లాస్థాయిలో మండల కేంద్రమైన పామర్రులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ 1,29,533 మంది తల్లులకు రూ.194.30 కోట్ల నమూనా చెక్కును అందజేశారు. ఈసందర్భంగా మంత్రి జోగి మాట్లాడుతూ (మిగతా 6లో)

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం కొణతమాత్మకూరు గ్రామంలో దేవాలయ భూమి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు బుధవారం నందిగామ ఆర్డీవో రవీంద్రరావు, ఏసిపి జనార్ధన్ నాయుడు, సిఐ హనీష్ కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో వేజెండ్ల కోటయ్య సహిత భక్తాంజనేయ స్వామి దేవాలయ మునకు సంబంధించి 20.20 సెంట్లు భూమిలో 0.66 సెంట్లు సదరు భూమిని కొణతమాత్మకూరు గ్రామానికి చెందిన జవ్వాజి లీలావతి కొంత భాగమును ఆక్రమించి పశువుల మేత వేసుకొని దేవాలయ దర్శనమునకు, దేవాలయంలో జరిగేటటు వంటి పూజా కార్యక్రమమునకు వచ్చే ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నారని తెలిపారు. ఈ దేవాల యానికి దక్షిణ భాగమున మల్లికార్జున స్వామి ఆలయం కూడా కలదు సదరు ఆలయమునకు వచ్చే ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని పేర్కొన్నారు. వాస్తవాలు విచారించి ఆలయ భూమిని సర్వే చేయించి ఆక్రమణ దారుని తొలగించాలని డిమాండ్ చేశారు. దేవాలయ భూమికి సరిహద్దు రాళ్లు వేయించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, కొంత మాత్మకూరు నాయకులు మేడా విజయబాబు, చంద్ర శేఖర్, జవాజి బాలకోటయ్య ,సతీష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం మొగులూరు గ్రామానికి చెందిన గుడిస ప్రభుదాస్ (57) ఈనెల 25వ తేదీ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బంధువులు అతన్ని చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందాడని బంధువులు తెలిపారు. ప్రభుదాస్ మృతి కి ఆర్థిక కారణాలే అని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుబ్రహ్మాణ్యం తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 31వ వార్డులో జాగతి అపార్ట్మెంట్ వెనుక రోడ్డు రాకపోకల ఎక్కువగా ఉన్నప్పటికీ రోడ్డు లేక మరియు వర్షాకాల సమయంలో బురద మయం అవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావ్ కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంఖుస్థాపన కార్యక్రమంలో సామినేని విమలభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తుమ్మల ప్రభాకర రావు, కౌన్సిలర్లు గింజుపల్లి వెంకట్రావ్, వట్టేం మనోహర్, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఆకుల బాజి పాల్గొన్నారు.

'భవిష్యత్ గ్యారంటీ'పై ప్రచారం

మైలవరంలో...

ప్రజాశక్తి - మైలవరం : తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ భవిష్యత్తు గ్యారెంటీ కల్పిస్తూ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు బుధవారం సాయంత్రం స్థానిక తారకరామా నగర్ లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని, అందుకు నిదర్శనం ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా సీఎం కాలయాపన చేస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే తారకరామ వాసులకు కనీసం తాగునీరు అందించలేని దుస్థితిలో ఉన్నారు అన్నారు. అనంతరం గ్రామంలో పల్లె నిద్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, 12 వ వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైదా మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వార్డులో ఇంటింటికి వెళ్లి టిడిపి వస్తే జరిగే మేలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకష్ణ, వార్డు కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పర్యావరణాన్ని పరిరక్షించటం పౌరులందరూ బాధ్యతగా భావించాలని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను పేర్కొన్నారు. పట్టణంలోని సెయింట్ ఆన్స్ అమెరికన్ హాస్పిటల్ అనుబంధ సంస్థ సర్వజన స్నేహ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే నినాదంతో ఏర్పాటు చేసిన పర్యావరణంపై విద్యార్థుల ర్యాలీ మరియు మొక్కలు నాటే కార్యక్రమంలో విమలభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో పర్యావరణానికి సంబంధించి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే జగ్గయ్యపేట పరిసర ప్రాంతాలలో ఉన్న వివిధ కర్మాగారాల వారు పర్యావరణ పరిరక్షణ కోసం కషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, కెసిపి సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు, జగ్గయ్యపేట సబ్ ఇన్స్పెక్టర్ బి.వి రామారావు, ఫారెస్ట్ ఆఫీసర్ సాగర్, సెయింట్ ఆన్స్ సంస్థ వారు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏకలవ్య విగ్రహావిష్కరణ



ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో గొట్టు ముక్కల రోడ్డులోని ఇందిరా కాలనీ లో ఏర్పాటుచేసిన ఏకలవ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈ నెల 29 న గురువారం జరుగుతుందని విగ్రహా కమిటీ నిర్వాహకులు బుధ వారం తెలిపారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఏకల మం విగ్రహం ఆవిష్కరణ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ , రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు పొన్నాలక్ష్మణరావు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

పాఠశాలల్లో రికార్డులు సక్రమంగా ఉండాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న 14 యుపి, ఉన్నత, ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండాలని గంపలగూడెం మండలం విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. బుధవారం గంపలగూడెం లో గల ఆయన తన కార్యాలయంలో ప్రవేటు పాఠశాలల యాజమా న్యాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో రికార్డులు సక్రమంగా ఉండా లని తెలిపారు. మంచినీరు మొదలుకొని మరుగుదొడ్డి వరకు విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండాలన్నారు. విద్యా వ్యాప్తిలో పారదర్శకంగా పనిచేయాలని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల పట్ల శ్రద్ధ కలిగి యాజమాన్యాలు వ్యవహరించాలన్నారు. ఫీజుల వసూళ్ళ విషయంలో కూడా పారదర్శకతను పాటించాలని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అండర్-19 క్రికెట్ టీమ్ క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని బాలుర హై స్కూల్ గ్రౌండ్ నందు అండర్-19 కష్ణాజిల్లా క్రికెట్ టీమ్ కు ఎంపిక అయిన క్రీడాకారులను బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అభినందించారు. ఈ నెల 29 నుండి గుంటూరులో జరగబోయే అండర్-19 రాష్ట్ర స్థాయి వన్ డే క్రికెట్ గేమ్ లలో ప్రాతినిధ్యం వహించబోతున్న టి. వరుణ్ సాత్విక్ (కెప్టెన్), భాను వరప్రసాద్, చిన్నా, రాజేష్, ఆదర్శ్ లను అభినందించి నూతన క్రికెట్ బ్యాట్లను అందచేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణాన్ని క్రీడా విభాగంలో దేశ స్థాయిలో నిలబడే విధంగా మీరు క్రికెట్ లో పరిణితి పొందాలని ఆకాంక్షిస్తూ గుంటూరులో జరగబోయే క్రికెట్ పోటీలలో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తుమ్మల ప్రభాకర రావు, కౌన్సిలర్లు కొలగాని రాము, వట్టేం మనోహర్, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఆకుల బాజి, నాయకులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రావిడెంట్ ఫండ్‌పై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నిధి ఆప్కే నికట్‌లో భాగంగా విజయవాడ పిఎఫ్ ఆఫీస్ అధికారులు మండలంలోని ముక్త్యాల గ్రామ సమీపంలో గల కెసిపీ సిమెంట్సు, వారి సౌజన్యంతో ప్లాంట్ హెడ్ వి. మధుసూదనరావు వారి ఆధ్వర్యంలో 'మీ సమీపంలో భవిష్యనిధి' పేరుతో ప్రావిడెంట్ సభ్యులు, పెన్షనర్స్ మరియు యజమాన్య ప్రతినిధులకూ అవగాహన మరియు సమస్యల పరిష్కారం కొరకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ శేఖర్ శర్మ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా కలిగే ప్రయోజనాలను సవివరంగా తెలియచేసారు. ఈపిఎఫ్ సేవలన్నీ ఆన్లైన్ ద్వారా పొందవచ్చని తెలియజేస్తూ ఏ ఏ సేవలు ఆన్లైన్ ద్వారా పొందవచ్చు, ఏ విధంగా ఆన్ లైన్ లో ప్రావిడెంట్ మొత్తాలను చూసుకొనవచ్చు అన్న విషయాలను విశదీకరించారు. అలాగే ముఖ్యంగా హాజరైన సభ్యుల సందేహాలను నివత్తి చేసారు. ముఖ్యంగా వారి పాత సర్వీసు ప్రస్తుత సర్వీసులో కంటిన్యూ అయే విషయంలో సభ్యుల సందేహాలు నివత్తి చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, హెచ్ ఆర్ హెడ్ శ్రీనుబాబు, హెచ్ ఆర్ మేనేజర్, పిఎఫ్ ఆఫీస్ సిబ్బంది శేఖర్ శర్మ, హరినాథ్, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల పరిధిలో గల అమ్మ నాన్న వృద్ధాశ్రమంలో బుధవారం అమ్మ సర్వీస్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు.. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్ పర్సన్ ఏం లక్ష్మీ మాట్లాడుతూ వృధాశ్రమం లో శేషా జీవితం గడుపుతున్న వదులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రు లను ప్రేమగా గౌరవంగా చూసుకుంటే వద్ధాశ్ర మాలు అవసరమే లేదన్నారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ సిబ్బంది, వద్ధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

53వ డివిజన్‌లో వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 53వ డివిజన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయిలో బుధవారం మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ డివిజన్ అభివద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. డివిజన్‌లో జరుగుతున్న అభివద్ధి పనులు సకాలంలో పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ, 51, 54 డివిజన్‌ల కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, అర్షద్, గురుమహంత్ మహేష్, పిళ్ళా రవి, కొనకళ్ళ విద్యాధరరావు, చాన్ బాషా, బచ్చు ప్రసాద్, పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల : కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ ఆధ్వర్యంలో, వాసవి మహిళా మండలి సహకారంతో బుధవారం కంచికచర్ల లో హెచ్ ఐవీ పరీక్షలు నిర్వహించారు. ఆయా కూడళ్ళలో ప్రజలకు హెచ్ ఐవీ గురించి అవగాహన కల్పించారు. హెచ్ఐవి రాకుండా ముందుగా తీసుకో వాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. హెచ్ఐవి ఎలా రాదు అనే విషయం గురించి అవగాహన చేస్తూ అలానే హెచ్ఐవి టెస్ట్ వల్ల ఉపయోగాలు గురించి, సుఖ వ్యాధులు యొక్క లక్షణాలు గురించి తెలియజేశారు. మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ శివాజీ యుగేందర్ మరియు కష్ణ వెన్నెల మహిళా సొసైటీశపిడి ఎం. షిబా పాల్గొన్నారు.

జగనన్న సురక్షను పండుగలా జరపాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

జులై ఒకటో తేదీన చేపట్టనున్న జగనన్న

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

సురక్ష కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పండుగ వాతావరణంలో పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి పూనం మాలకొండయ్య, అదనపు కార్యదర్శి భరత్ కుమార్ జిల్లా కలెక్టర్లు క్షేత్రాధికారులతో జగనన్న సురక్ష కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మార్గదర్శకాలు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని తన చాంబర్ నుండి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్షేత్రాధికారులతో మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం ఎంపిక చేసిన గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటుచేస్తున్న శిబిరాల్లో తగినన్ని ప్రింటర్లు, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, స్కానర్లు, స్టేషనరీ, హెూలోగ్రాముల వంటి మౌలిక సదుపాయాలు సజావుగా ఉండేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిబిరానికి ఎక్కువమంది ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున వారికోసం మంచినీరు, స్నాక్స్, నీడ వంటి సౌకర్యాలను కల్పించడంతోపాటు వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు. శిబిరాల నిర్వహించే తేదీలు ప్రదేశాలు ముందుగా ప్రజలకు తెలియపరచాలన్నారు. అర్హత ఉండి ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకం లబ్ధి పొందకుండా ఉండకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. గ్రామ వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంసిద్ధం కావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి డిఎల్‌డిఒ సుబ్బారావు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వే వివరాలు తెలియజేయాలి : కలెక్టర్

గ్రామాలు, వార్డుల్లో పర్యటించి జగనన్న సురక్ష కార్యక్రమం సర్వే వివరాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న సురక్ష కార్యక్రమం పై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డిఎల్‌డిఒ సుబ్బారావు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

రీవాల్యూయేషన్‌లో 10 మార్కులు

అవనిగడ్డ : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అవనిగడ్డలోని విద్యానికేతన్‌లో విద్యను అభ్యసించిన ఆరు రూపా శ్రీ కి 600 మార్కులకు గాను 581 మార్కులు రావడంతో రూప శ్రీ తల్లిదండ్రులు రీకౌంటింగ్ నిర్వహించాలని ఎస్ఎస్‌సి బోర్డును ఆశ్రయించారు. రీకౌంటింగ్ నిర్వహించగా హిందీ సబ్జెక్టులో 10 మార్కులు వరకు పెరగడంతో ఆ విద్యార్థినికి 591 మార్కులు వచ్చినట్లు బోర్డు ప్రకటించింది. దీనితో ఆ విద్యార్థి రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించినట్లు అయ్యింది.తనకు ఎక్కువ మార్కులు వస్తాయని ఆశించిన రూప శ్రీ పాఠశాల యాజమాన్యం 581 మార్కులు మాత్రమే రావడంతో నిరాశ చెందారు. రూపశ్రీని విద్యా నికేతన్ పాఠశాల కరస్పాండెంట్ పి.లంకమ్మ ప్రసాద్, ప్రిన్సిపాల్, ఏవో, ఉపాధ్యాయులు అభినందించారు. తల్లిదండ్రులు సైతం ఆనందం వ్యక్తం చేశారు

మసీదు స్థలాన్ని ఆక్రమిస్తే చర్యలు

గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో మసీదుకు చెందిన స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని వక్ఫ్ బోర్డు ఎస్సై కాజా మస్తాన్ తెలిపారు. వక్ఫ్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ షీరీన్బేగం, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్ అబ్దుల్ ఖాదర్ ఆదేశాల మేరకు ముస్తఫావలి దర్గా, మసీదు ప్రాంతం ఆక్రమలకు గురికాకుండా 10 నోటీసు బోర్డులను ఏర్పాటు చేశామని మస్తాన్ తెలిపారు. మసీదు స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే వక్ఫ్ చట్ట ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్, కృష్ణాజిల్లా జిల్లాల వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ షేక్ కాజా మస్తాన్, సిబ్బంది, మసీదు కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ కుటుంబానికి సాయం

గన్నవరం (ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో మృతి చెందిన యలమర్తి మేరీ కమల కుటుంబానికి ఆశా వర్కర్లు రూ.5,700 అందించారు. సిఐటియు ఉంగుటూరు మండల కార్యదర్శి కడవకల్లు రామరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీర్ వెంకటేశ్వరరావు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. వారు మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా ఆశా వర్కర్‌గా పనిచేస్తున్న ఆశాలకు ప్రభుత్వం పిఎఫ్, ఇఎస్‌ఐ కల్పించకపోవడంతో ఆ కుటుంబాలు అధోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుండె కోటేశ్వరమ్మ, ఉదయ సభ్యులు సీతమ్మ, లక్ష్మి కమల రోజామణి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జనసేన ప్రచారం

అవనిగడ్డ : పవన్ కళ్యాణ్ ప్రారంభించిన వరాహ యాత్ర విజయవంతం కావాలని పార్టీ మ్యానిఫెస్టో ప్రజలకు తెలియపరచడానికి జనసేన అవనిగడ్డ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం నుండి పులిగడ్డ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు తెలిపారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

నాడు-నేడు పనుల ప్రారంభంలో ఎంఎల్ఎ కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిరంతరం ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులను బుధవారం

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం అడుగుజాడల్లో తాను పయనిస్తూ పనిచేస్తున్నానన్నారు. అమ్మ ఒడి ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఏటేటా డబ్బులను ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. నవరత్న పథకాలు ద్వారా రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు సైతం కార్పొరేట్ విద్యను అందించటానికి ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టారన్నారు. కపిలేశ్వరపురం గ్రామ అభివృద్ధి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మి, హెచ్ఎం ప్రభాకరరావు, కపిలేశ్వరపురం గ్రామ సర్పంచ్ బ్యాలా నాగమణి, వైసిపి నాయకులు పున్నయ్య బాబు, శివరామకృష్ణ, పాతూరి చంద్రపాల్, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, మన్నె కిషోర్, గురిందపల్లి వంశీ దిమ్మెంట రాంబాబు, కొడాలి రాంబాబు, కంబపు రాంబాబు, అజీజ్, మండల వైసిపి నాయకులు యలమంచిలి గణేష్, మారపాక మహేశ్వరరావు, అగినపర్రు పిఎసిఎస్ అధ్యక్షులు అక్కినేని సతీష్, యేసుగ మస్తానరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంటాడ మాజీ సర్పంచ్ ఎడ్డ విమలమ్మ మతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆమె ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కైలా అనిల్ కుమార్ పరామర్శించి ఓదార్చారు.

పివి నరసింహారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా)

స్థితప్రజ్ఞుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు కీర్తిశేషులు మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జీవిత ఆశయాన్ని, స్ఫూర్తిని నేటి రాజకీయ నాయకులు, యువత ఆదర్శంగా తీసుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. పీవీ నరసింహారావు 102వ జయంతి సందర్భంగా, మచిలీపట్నంలోని మెయిన్ రోడ్డు, ప్రధాన పార్క్ పక్కనున్న పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి కొల్లు రవీంద్ర, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య), జిల్లా ప్రచార కార్యదర్శి పి.వి. ఫణి కుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.ధన్వంతరి ఆచార్య, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్లు, చిత్తజల్లు నాగరాము, దింటకుర్తి సుధాకర్, దేవరపల్లి అనిత, పార్టీ తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు, గోపు సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, రాధా రంగా మిత్రమండలి కృష్ణా జిల్లా అధ్యక్షుడు బుల్లెట్ ధర్మారావు, బిజెపి నాయకులు పంతం గజేంద్ర, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, టిడిపి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, గుమ్మడి విద్యాసాగర్, మాదివాడ వెంకట నరసింహారావు, పుప్పాల ప్రసాద్, లంకే హరికృష్ణ, బొడ్డు నాగరాజు, కట్ట అంజిబాబు, రాజులపాటి నాగబాబు, అడపా రత్నాకర్, కర్రెద్దు సుశీల, లంకి శెట్టి నీరజ, బ్రాహ్మణ సంఘం నాయకులు, వి రామకృష్ణారావు, ఏ ఆర్ కె మూర్తి, వింజమూరి శివరాం, పి.వి ఫణి కుమార్, మోపర్తి సుబ్రమణ్యం, కాశీనాధుని సుధాకర్, గార్లపాటి విజయ్ కుమార్, వాడపల్లి బాలాజీ సువర్ణ కుమార్, జీవి హనుమంతరావు, ఒరుగంటి చలం, న్యాయవాది సర్వ లలిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: పీవీ నరసింహారావు జయంతి వేడుకలను అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, ఘంటసాల రాజామోహనరావు, బచ్చు రఘునాథ్, మండలి రామ్మోహన్రావు, పెదపాలెం సర్పంచ్ దున్న రాజేష్, యలవర్తి చిన్న మొగల్ మురాద్, పులిగడ్డ నాంచారయ్య, కొండవీటి పాండురంగారావు, దుండు గంగాధర్, కొల్లూరి ఇమ్మానియేల్, గుడివాక మల్లికార్జునరావు, కొల్లూరి వాసు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారుల నుంచి కాపాడండి

న్యాయం చేయాలని దంపతుల నిరసన

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని తమకు చెందిన స్థలాన్ని, అందులోని దుకాణాలను వేరొక వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుని తమను ఇబ్బంది పెడుతున్నారని, అదేమంటే చంపుతామని బెదిరిస్తున్నారని బాధితురాలు పల్లపోతు దుర్గా కళ్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గ్రామంలోని

స్థలంలో దుకాణాల ఎదుట కళ్యాణి దంపతులు తమకు న్యాయం చేయాలంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే తమ స్థలం, అందులో నిర్మించబడిన రెండు రేకుల షెడ్లు బలవంతంగా ఆక్రమించుకుని, తమను రానీయకుండా అడ్డుకుంటున్నారని ఆమె వాపోయారు. ఈ వ్యవహారంపై కోర్టు వెళ్తే స్టేటస్కో ఇచ్చిందని, అయినా ఆక్రమణదారులు లెక్కచేయకుండా తమ షాపులకు వేసిన తాళాలు పగలగొట్టి వేరొకరికి అద్దెకు ఇచ్చారన్నారు. అదేమని ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. ఈ విషయమై పోలీసులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

వైసిపి పాలనలో బ్రాహ్మణులకు అన్యాయం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిన వైసీపీ పాలకులను బ్రాహ్మణులందరు వ్యతిరేకించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య పిలుపు నిచ్చారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యవర్గ ఆత్మీయ సమావేశం ఈడేపల్లిలోని వైష్ణవి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఆనంద సూర్య మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు, విదేశాల్లో చదువుకునే బ్రాహ్మణ యువతకు ఆర్థిక సాయం రూ.10 లక్షలు అందించారన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు నిధులు కేటాయించి అండగా ఉంటామని మాయమాటలు చెప్పి బ్రాహ్మణ ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నమ్మించి మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు, వి. రామకృష్ణారావు, గన్నవరపు శ్రీనివాస్, గార్లపాటి విజయ్ కుమార్, జీవి హనుమంతరావు, ఏ ఆర్ కె మూర్తి, పి.వి ఫణి కుమార్, వాడపల్లి బాలాజీ సువర్ణ కుమార్, మోపర్తి సుబ్రహ్మణ్యం, పివి సారధి, ఒరుగంటి చలం, కాశీనాధుని సుధాకర్, బివి రమణమూర్తి, సర్వ లలిత కుమారి, బి పద్మ, ఆర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణమ్మ మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ

జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు తల్లి అన్నపూర్ణమ్మ మృతికి టిడిపి బందరు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, వైసిపి నాయకులు గురువాక శివరావు సంతాపం తెలిపారు. బుధవారం వేణుగోపాలరావు ఇంటికి వెళ్లి ఆయనను కుటుంబ సభ్యులను పరామర్శించి అన్నపూర్ణమ్మ మతి పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నివాళులర్పిస్తున్న స్వర్ణలత, శివరావు

విద్యుత్ భారాలపై 30న ధర్నాను జయప్రదం చేయాలి

- సిపిఎం, సిపిఐ నాయకులు దోనేపూడి కాశీనాథ్, జి.కోటేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జూన్ 30వ తేదీన ఉదయం 10 గంటలకు విజయవాడ రమేష్ హాస్పటల్ వద్ద వున్న ఎపిసిపిడిసిఎల్ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు సి.పి.ఎం, సిపిఐ నాయకులు దోనేపూడి కాశీనాథ్, జి.కోటేశ్వరరావులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జరిగే ఈ ధర్నాలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారనీ, సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డి విరిచాయన్నారు. మరోప్రక్క నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు సతమతమవుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత సంవత్సరం రూ.1400కోట్ల భారం మోపారనీ, ఇప్పుడు స్లాబులు మార్చి, ప్రజల కళ్ళుగప్పి సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ. 6వేల కోట్లు భారం వేశారని తెలిపారు. కేంద్రప్రభుత్వానికి తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలతో విద్యుత్ భారాలను విపరీతంగా మోపడం సిగ్గుచేటన్నారు. ఛార్జీలు ఏవిధంగా తగ్గించవచ్చో అనేక ప్రత్యమ్నాయ మార్గాలు ఇ.ఆర్.సి. మీటింగ్‌లలో వామపక్షాలు, ఇతర ప్రజా సంఘాలు చెప్పినప్పటికీ పెడ చెవినపెట్టి భారాలు మోపడం గర్హణీయం అన్నారు. విద్యుత్ భారాలను ఆదిలోనే త్రిప్పికోట్టకపోతే విద్యుత్ మీటర్లతో పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతుందన్నారు. ఇటువంటి నేపధ్యంలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జరిగే ఈ ధర్నాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో వామపక్ష పార్టీల రాష్ట్రనాయకులు పాల్గొంటారని తెలిపారు.

కూచిపూడి కళను నేటి తరానికి అందించడం అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అంతరించిపోతున్న కూచి పూడి కళను నేటి తరానికి సగర్వంగా పరిచయం చేసేందుకు ఒక బహత్తర యజ్ఞం చేస్తున్నట్లు నాట్యాచార్యుడు సప్పా శివకుమార్ అన్నారు. ఇబ్రహీంపట్నం ఏ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గజ్జెల పూజ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరి స్తున్న కళలలో ఒకటైన తెలుగు వారి సంప్రదాయ కూచిపూడి కళకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థినులు కూచిపూడి నత్యం నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కార్యక్ర మంలో విద్యార్థినులు చరిష్మా చేసిన నత్యం చూపరులను ఆకట్టుకుంది ఉమా ప్రియ, మోక్షన్విత, శ్రావ్య, నివతి తదితరులు పాల్గొన్నారు.

జార్ఖండ్ సిఎంను కలిసిన కేశినేని చిన్ని

ప్రజాశక్తి-విజయవాడ : జార్ఖండ్ ప్రభుత్వం అభ్యర్థన మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఎఫిషియన్సీ సంస్థ ద్వారా పెట్టుబడులు పెట్టడానికి సిఎం హేమంత్ సోరేన్‌ను ఎఫిషియన్సీ సంస్థ సిఇఒ సంజీవ్ కుమార్, కేశినేని శివనాథ్ (చిన్ని), వెనిగండ్ల రాము గురువారం కలిశారు. ముందుగా వీరు మర్యాదపూర్వకంగా సిఎం సోరేన్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. జార్ఖండ్ సిఎం కార్యాలయం రాంచీ నుంచి సిఎం అభ్యర్థన మేరకు ఎఫిషియన్సీ సిఇఒతో పాటు కేసినేని చిన్ని వెళ్లారు.

పోరుకేక మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

గోడపత్రికల ఆవిష్కరిస్తున్న ఆంజనేయులు తదితరులు

ప్రజాశక్తి - మైలవరం : పోలవరం నిర్వాసితుల పోరు కేక మహా పాదయాత్రకు ప్రతిఒక్కరూ సంఘీభావం ప్రకటించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో పోలవరం నిర్వాసితుల మహాధర్నా గోడపత్రికను బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాసం పరిహారం ఇవ్వాలని, గోదావరి వరదల నుండి రక్షించడానికి ప్రభుత్వాలు ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ఏడాది వరదల్లో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితే ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు కోట్ల ప్రజలందరికీ మేలు చేకూరు తుందన్నారు. పునరావసం పూర్తయ్యే వరకు గ్రామాలలో అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగించాలన్నారు. 1986-2022 నాటి వరద ముంపు ఆధారంగా ముంపు గ్రామాల రీ సర్వే చేయాలని, మండలాన్ని యూనిట్ గా తీసుకొని ఆర్ అండ్ ఆర్ పరిహారం అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, సిహెచ్ సుధాకర్, పత్తిపాటి నాగేశ్వరరావు, సందీపాము ఇసాక్, ప్రజా సంఘాల నాయకులు శేషయ్య, మారేష్ రావు పాల్గొన్నారు.

లకిరెడ్డి బాలిరెడ్డి అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం

సుధీర్ కుమార్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న బి.సుధీర్ కుమార్ కు ఆంధ్రా యూనివర్సిటీ మెకానికల్ విభాగంలో పి.హెచ్.డి ని ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కే అప్పారావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ పరిశోధనను భీమవరం ఎస్. కే. కే ఆర్. కళాశాల మెకానికల్ ప్రొఫెసర్ డా.పి.రామమూర్తి రాజు, ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన డా.సి.హెచ్ రత్నం పర్యవేక్షణలో చేశారు. ఈ పరిశోధనలో సబ్ మెరైన్స్, నావెల్ షిప్స్ యొక్క వైబ్రేషన్ ను తగ్గించటానికి యాంగులర్ మౌంట్స్ మోడల్ ని డెవలప్ చేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, మెకానికల్ ఇన్ ఛార్జ్ విభాగాధిపతి డా.పి .రవీంద్ర కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పి హెచ్ డి పొందిన సుధీర్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

పోలవరం పోరుకేక బృందానికి సాయం

ప్రజాశక్తి-వత్సవాయి : వత్సవాయి మండల సిపిఎం పార్టీ మండల కమిటీ పోలవరం పోరు కేకకు 2500 రూపాయలు, మండే పూడి చంద్రశేఖర్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుకు అందచేశారు. పోలవరం పోరుకేకలో వారు పాల్గొని మాట్లాడారు. 2013 చట్టం ప్రకారం పునరవాసం, పరిహారం చెల్లించాలన్నారు. ఈ పాదయాత్రలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనమోలు సైదులు, సిపిఎం వత్సవాయి మండలం కార్యదర్శి తమ్మినేని రమేష్, మండల కమిటీ సభ్యులు చిరుమామిళ్ల హనుమంతరావు, మండేపూడి చంద్రశేఖర్ , బి. రాము ,ఎస్ రవి, పార్టీ సభ్యులు వెంకట్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

సహాయం అందజేస్తున్న వెలంపల్లి అశ్విత తదితరులు

రోగులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక బ్రాహ్మణ వీధిలో గల మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఇంటి వద్ద వెలంపల్లి ఫౌండేషన్ చెర్మెన్ అయిన సాయి అశ్విత బుధవారం 50,51 డివిజన్‌లలో నివాసం ఉండే సంకాబత్తుల శ్రీనివాసరావు, వెంపాడ యాఋయ్య, కేసరి బాబులకు వైద్య ఖర్చులు నిమ్మితం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా అశ్విత మాట్లాడుతూ తండ్రి వెలంపల్లి శ్రీనివాసరావు డివిజన్ పర్యటనకు వెళ్లిన సమయంలో వీరు ముగ్గురు కొంత ఆర్థిక సహాయం చేయాలని కోరగా సహాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులైన వెలంపల్లి రాఘవ, కొనకళ్ళ విద్యాధరరావు, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, 50వ డివిజన్ పార్టీ ఇంఛార్జి బంక విజయ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందిస్తున్న ఎంఎల్ఎ రక్షణనిధి

చిన్నారులకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందజేత

ప్రజాజాక్తి -తిరువూరు : మండలంలోని చిక్కుల్ల గూడెం అంగ న్వాడీలో ప్రీస్కూల్ విద్యను పూర్తిచేసుకుని అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ పొందిన చిన్నారులకు ప్రీస్కూల్ సర్టిఫికెట్స్ ఎమ్మెల్యే శ్రీ కొక్కిలిగడ్డ రక్షణనిధి అందజేశారు. బుధవారం చిక్కుళ్లగూడెం, పల్లెర్లమూడి గ్రామాల్లో గడపగడపకూ ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఎసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి జడ్పిటిసి యరమల రామచంద్రారెడ్డి, ఎంపిపి గద్దల భారతి, సర్పంచ్ శీలం వెంకట్రావమ్మ, సర్పంచ్ తోట రాజేశ్వరి, అంగన్వాడీ సూపర్ వైజర్ వై.మునిలక్ష్మి, ప్రధానో పాధ్యాయుడు మల్లెల నాగేశ్వరరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గమ్మకు ఆషాడ పవిత్ర సారెను బుధవారం పలు భక్త బృంద సభ్యులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జి. జనార్ధనరావు వారి బృందం 75 మంది, ఎస్.సత్యనారాయణ, ఉండవల్లి వారి బందం 70 మంది, సాయిలలితా భజన బృందం, గొల్లపూడి వారి బందం 60 మంది, నీరెళ్ల పద్మజ 60 మంది, పోలీస్ క్వార్టర్స్, విజయవాడ వారి బృందం 55 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన ఇతర బృందముల వారు కలిపి మొత్తం 900 మంది పైగా భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించుటకు విచ్చేయగా వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం మహామండపం ఆరవ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు.

అన్నదానానికి విరాళం అందజేత : దుర్గమ్మ ఆలయం నందు ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానం పథకంనకు చిట్టివారి పాలెం, బాపట్లకు చెందిన దాసరి కష్ణ మూర్తి మరియు అంకాలమ్మ రూ.1,01,120లను ఆలయ

కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబని బుధవారం కలిసి దేవస్థానానికి విరాళం అందజేశారు. దాతకు ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి దర్శనము కల్పించిన అనంతరము ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

తిరుపతమ్మ అమ్మవారికి ఆషాడం సారె సమర్పణ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా బుధవారం గ్రామంలోని మహిళలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అమ్మవారికి సంప్రదాయ బద్ధంగా సారే సమర్పించారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్ నుండి మహిళలు చేరుకుని మేళతాళాలతో భారీ ఊరేగింపు గా అమ్మవారి ఆలయానికి చేరుకుని సారేతో పాటు అమ్మవారికి పాల పొంగళ్ళు, పట్టు వస్త్రాలు సమర్పించి మ్రొక్కు బడులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు మహిళలకు ప్రసాదాలు అందజేశారు. విశ్వబ్రాహ్మణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కల్లూరు శ్రీవాణి రాష్ట్ర బీసీ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి మాట్లాడుతూ కులాలకి, మతాలకి అతీతంగ మహిళలు పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం ఆషాడమాసానికి అమ్మవారికి సారే సమర్పించడం అభినందనీయమన్నరు. గ్రామం లోని ప్రజలందరూ పాడి పంటలు లతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కాకాని స్రవంతి పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో...

రూ.42.28కోట్ల నికర లాభం సాధించాం

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా వంశ పారపర్య ఆస్తులకు ఇక పై రైతునేస్తం, ఉన్నత విద్యకు రుణాలు అందిస్తామని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 108వ సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక రెవిన్యూ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు కేవలం దీర్ఘకాలిక రుణాలు మాత్రమే ఇచ్చే అవకాశం ఉన్నా, ఇక పై వంశపారంపర్య ఆస్తులుకు రైతునేస్తం రుణాలు రూ.16లక్షల వరకు, సహకార విద్యా దీవెన పథకం ద్వారా విద్యా రుణాలను రూ.25లక్షల వరకు ఇవ్వనున్నామని తెలిపారు. చిరూ వ్యాపారులకు లేదా ఇతర ఉద్యోగులకి సహకార వ్యాపార మిత్ర పథకం ద్వారా ఒక గవర్నమెంట్ ఉద్యోగి జామీనుతో రూ 3లక్షల వరకు రుణాలు ఇస్తున్నామన్నారు. సంఘాలకు, ఖాతాదారులకు షేరుధనంపై డివిడెండ్ 6 శాతం అంటే రూ. 18కోట్లు ఇస్తున్నామన్నారు. వార్షిక నివేదిక తెలియచేస్తూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం బ్యాంకు యొక్క షేరుధనం 27.87 శాతం వృద్ధి చెందిందన్నారు. స్పెషల్ స్కీం ద్వారా రూ.507.46కోట్ల డిపాసిట్లు సేకరించబడ్డాయన్నారు. కరెంటు, సేవింగ్స్ డిపాజిట్లు 26.96 శాతం వృద్ధి సాధించామన్నారు. మొత్తం తీసుకున్నా రుణాలు రూ.5,333.63 కోట్లు నిలువ బాకీలు ఉన్నాయన్నారు. వివిధ సంస్థలలో పెట్టుబడులు రూ.2042.49 కోట్లు ఉన్నాయన్నారు. కేడీసీసీ ఇచ్చిన అప్పులు రూ.6,828 కోట్లు ఉన్నాయన్నారు. బ్యాంకు రుణాల నిలవ 18.90 శాతం పెరిగిందన్నారు. బ్రాంచిల సగటు వ్యాపారం రూ.173 .36 కోట్లకు చేరుకుందన్నారు. బ్యాంకు సి ఆర్ ఏ ఆర్ 9.56 శాతం నుంచి 9.90 శాతం పెరిగిందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.42.28కోట్ల నికర లాభాన్ని పొందామని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో సికేసిసి, దీర్ఘకాలిక రుణాలు, చేనేత సహకార సంఘాలకు, చేపల మేతకు, ఉద్యోగ సహకార సంఘాలకు, స్వయం సహాయక సంఘాలకు విరివిగా రుణాలు ఇచ్చామన్నారు. ఈ సంవత్సరంలో సహకార సంఘాల భవనాలు, మరమ్మతులకు 101 సంఘాలకు గాను రూ.17.15 కోట్లు మంజూరు చేశామన్నారు. వాటిలో 14 సంఘాలకుగాను రూ.53.50 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు. ఎంస్‌సి పథకం కింద నాబార్డ్ వారు 5 సంఘాలకు రూ.271.25 లక్షలు కేవలం 1 శాతం ఎఫెక్టివ్ వడ్డీకి ఇచ్చామన్నారు. బ్యాంకు రికవరీ 80 శాతంగా నమోదయ్యిందన్నారు. 76 వేల మంది రైతులకు రూ.1లక్ష ఎల్ఐసి బీమా చేయించామన్నారు. సంఘ పరిధిలో మరణించిన రైతులకు రూ.10 వేలు మట్టి ఖర్చులు ఇస్తున్నామన్నారు. సహకార సంఘ అధ్యక్షులు, సిబ్బందికి శిక్షణా తరగతులు, స్టడీటూర్లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు పడమట సుజాత, భూక్యా రాణి , యాన్. కే. యస్. సూర్య ప్రకాశరావు, కొమ్మినేని రవిశంకర్, గుడిదేశి పెద వెంకయ్య, గుమ్మడపు రవీంద్ర రాణా,సి.ఈవో శ్యామనోహర్, జీఎం.చంద్రశేఖర్, జీఎం రంగబాబు, ఆప్కాబ్ జిఎం పిఎస్ మణీ, ఉమ్మడి కృష్ణా జిల్లాలోని 425 సహకార సంఘాలు, 135 ఇతర సంఘాల అధ్యక్షులు, బ్యాంకు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న తన్నీరు నాగేశ్వరరావు

వైఎస్సార్ పశుబీమాతో ఎంతోమేలు

కృష్ణాపురం పశువైద్యాధికారి ఈశ్వర్

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన డాక్టర్ వైఎస్ఆర్ పశు భీమా పథకం ద్వారా పశువులకు భీమా లభిస్తుందని పమిడిముక్కల మండలం కృష్ణాపురం పశువైద్యాధికారి ఈశ్వర్ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మూడు సంవత్సరాలకుగాను తెల్లకార్డు కలిగిన రైతులకు రూ.384 చెల్లిస్తే సరిపోతుందన్నారు. తెల్ల కార్డు లేని వారు రూ.965 చెల్లించాలన్నారు. పశువులకు రూ.30 వేలు ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. కృష్ణాపురం, ఐనంపూడి, చోరగుడి, పెనుమత్స గ్రామాలకు చెందిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విపత్తులు, కరువు కాటకాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, విద్యుద్ఘాతా లతో ఏటా వేలాది మూగ, సన్నజీవాలు మత్యువాత పడుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వీటిని కన్నబిడ్డల్లా సాకే యజమానుల బాధ వర్ణణాతీతమన్నారు. తమ కుటుంబ పోషణకు వీటిపైనే ఆధారపడి జీవించేవారు ఆ జీవాలు మరణిస్తే తల్లడిల్లిపోతారన్నారు. ఈ నేపథ్యంలో వివిధ ఘటనల్లో జీవాలను కోల్పోతున్నవారిని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. వైఎస్సార్ పశు బీమా పథకం ద్వారా వారికి అండగా నిలవనుందన్నారు. పశువులు, మేకలు,గొర్రెలకు బీమాను వర్తింపజేయనుందన్నారు. 50 జీవాలకు గరిష్టంగా రూ.3 లక్షల వరకు.. వైఎస్సార్ పశు బీమా పథకం కింద నాటు ఆవులు, గేదెలకు రూ.15 వేలు, మేలు జాతి గేదెలు, ఆవులకు రూ.30 వేల చొప్పున, సన్న జీవాలకు ఒక్కో దానికి రూ.6 వేలు చొప్పున పరిహారం ఇస్తారన్నారు. ఏడాదిలో ఒక రైతుకు గరిష్టంగా ఐదు పశువులకు మాత్రమే బీమా వర్తిస్తుందన్నారు. గతంలో ఏదైనా విపత్తు భారినపడి చనిపోతే ఒక్కో కుటుంబం పరిధిలో 20 సన్నజీవాలకు రూ.1.20 లక్షలకు మించకుండా పరిహారం చెల్లించేవారన్నారు. ఇప్పుడు దాన్ని 50 జీవాలకు గరిష్టంగా రూ.3. లక్షల వరకు పరిహారం పొందేలా విస్తరిస్తున్నారన్నారు. గతంలో మూడు అంతకంటే ఎక్కువ సంఖ్యలో మర ణిస్తేనే సన్నజీవాలకు పరిహారం ఇచ్చేవారన్నారు. ఇక నుంచి ఒక్క జీవి మరణించినా పరిహారం అందిస్తోందన్నారు.

ఆగస్టు 11,12 తేదీల్లో ఎస్ఆర్‌జిఇసి రజతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ప్రారంభమైన 25వ సంవత్సరంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా వార్షిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 1998లో వ్యవస్థాపక కార్యదర్శి వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రిరావు ద్వారా జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (కాకినాడు) అనుబంధ సంస్థగా గుర్తింపు పొందింది. ఆ సంస్థకు శాశ్వత అనుబంధ సంస్థగా అటానమస్ హోదాలో ఉన్న విషయం విదితమే. ఎస్ఆర్‌జిఇసి రజతోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల ప్రకటన పత్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి ప్రసాద్ విడుదల చేశారు. ఇందులో ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్, హెల్త్ అండ్ వెలెనెస్, స్మార్ట్ విలేజ్, స్మార్ట్ సిటీ, ఏఐ రోల్ ఇన్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ అంశాలపై పోస్టర్ ప్రదర్శన పోటీలు, 'రాపిడ్ అడ్వాన్స్మెంట్ ఇన్ ఏఐఎ బూన్ ఆర్ ఏ బేన్' ఇష్యూస్ అంశంపై పత్ర సమర్పణ పోటీలు, కరెంట్ అఫైర్స్, జనరల్ టెక్నికల్ ఇష్యూస్‌పై క్విజ్ పోటీలను ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్-ఎపి సెక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి స్టూడెంట్ కన్వెన్షన్స్ అండ్ అవార్డు కార్యక్రమాన్ని ఆగస్టు 11, 12 తేదీలోల నిర్వహించటానికి ఏర్పాట్లుచేశామని వివరించారు. విజేతలకు సుమారు రూ.30 వేలు నగదు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ఇవ్వనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలకు కో -ఆర్డినేటర్స్ డాక్టర్ బి.రాజశేఖర్ (9849128005), డాక్టర్ బి.మహేష్ బాబు (8555026043), డాక్టర్ ఏ. హెచ్. ఎల్. స్వరూప్ (9494678603)లను సంప్రదించాలని కోరారు. https://tinyurl.com/srgecisten-sc23లో ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర పి. కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, డైరెక్టర్ (ఎఎస్ అండ్ ఏ), డాక్టర్ బి.కరుణ కుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, ఇసిఇ విభాగం మెంటర్ డాక్టర ఎం.కామరాజు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

స్వరూపరాణి దంపతులను అభినందిస్తున్న సిడిపిఒలు

స్వరూపరాణి సేవలు ప్రశంసనీయం : సిడిపిఒ శేషు కుమారి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అంగన్వాడీ టీచర్‌గా 34 సంవత్సరాల పాటు సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన భోగిరెడ్డి స్వరూప రాణి సేవలు అభినందనీయమని ఐసిడిఎస్ అవనిగడ్డ ప్రాజెక్ట్ సిడిపిఓ శేషు కుమారి ప్రశంసించారు. అవనిగడ్డలోని ఏడో వార్డులోని ఆరో అంగన్వాడీ సెంటర్‌లో టీచర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన స్వరూప రాణి అభినందన సభ బుధవారం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిర్వహించారు సిడిపిఒ మాట్లాడుతూ నిజాయితీతో సేవలందించడంతోపాటు తూచా తప్పకుండా నియమ నిబంధనలు పాటించే వారన్నారు 34 సంవత్సరాల పాటు ఎలాంటి ఆరోపణలు లేకుండా చిన్నారులను ప్రేమతో చేరదీసి విద్యాబుద్ధులు నేర్పిన స్వరూపరాణి అభినందనీయురాలున్నారు ఈ సందర్భంగా స్వరూప రాణి దంపతులను శాలువాలు పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రత్నమాల, యుడిసి నిర్మలాదేవి, కోడూరు సూపర్వైజర్ రాజేశ్వరి, రిటైర్డ్ ఎస్ డబ్ల్యూ ఓ పుట్టి కృష్ణుడు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు అన్నపరెడ్డి నాగమణి, నామని శివలీల, పద్మాలయ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పనిచేయండి : ఎంపిపి

ప్రజాశక్తి-పెదపారుపూడి

ప్రజా సమస్యలపై మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపీడీవో టీ. సీతామహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధులు సోకకుండా అన్ని సచివాలయాల పరిధిలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత పాటించే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయాలన్నారు. జగనన్న సురక్షలో ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను ఆయా సచివాలయాల పరిధిలో అందజేయాల్సివుందన్నారు. అర్జీలు పెట్టుకున్న వారికి వెంటనే ధ్రువపత్రాలను ఉచితంగా పొందే విధంగా సంబంధిత అధికారులు పనిచేయాలని ఎంపీపీ కోరారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా సిఎం వైఎస్ జగన్ నిరంతరం కృషిచేస్తున్నారని వివరించారు. ఆయన బాటలో అందరూ నడవాలని ఎంపిపి కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి గోగం సురేష్, ఎంపిడిఒ సీతామహాలక్ష్మి

కూచిపూడికి పెరుగుతున్న ఆదరణ : వెంకటేశ్వర్లు

మొవ్వ : కూచిపూడితో తనకు నాలుగు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని, శాస్త్రీయ నాట్యాలలో ఒకటైన దీనికి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని ప్రముఖ సాహితీవేత్త, ప్రభుత్వ కళాశాల విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భూసురుపల్లి వెంకటేశ్వర్లు(గుంటూరు) కొనియాడారు. ఆయన బుధవారం నాట్య క్షేత్రమైన కూచిపూడిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళా పీఠం, నాట్యాచార్యుల ఇలవేల్పు శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవాలయాన్ని తన మిత్ర బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నాట్య కళాశాలలో గతంలో పనిచేసిన వేదాంతం రత్తయ్య శర్మ, డాక్టర్ చింతా రామనాథంలతో గల తన అనుబంధాన్ని గుర్తుచేశారు. రామనాథంతో కలిసి విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కలిసి చదువుకున్నామని వివరించారు. ఈ సందర్భంగా శ్రీ సిద్ధేంద్ర నాట్యకళాశాలలో ప్రదర్శించిన బాంగ్రా(పంజాబ్) నాట్యం తిలకించాలని పేర్కొంటూ అప్పట్లో జరిగిన సన్నివేశాలను వివరించారు. డాక్టర్ చింతా రవి బాలకృష్ణ వివరించారు. ఈ సందర్భంగా భూసురపల్లి వెంకటేశ్వర్లు బృందాన్ని గ్రామం తరపున శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కావూరి పూర్ణచంద్ర శర్మ, కళాపీఠం గ్రంథాలయ అధికారి వై.వి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాంప్రసాద్ సంస్మరణ సభ

పెడన మార్కెట్ యార్డులో ఏర్పాట్లు
తరలిరానున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు పార్టీల శ్రేణులు
ఇప్పటికే నేరుగా వచ్చి ఓదార్చిన సిఎం జగన్

ప్రజాశక్తి - పెడన : బాగున్నావా అయ్యా అనే అప్యాయపు పలకరింపు...ఎంత కష్టమొచ్చినా ముఖంపై చెరగని చిక్కటి చిరునవ్వు.. ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ ఆదుకుని అండగా నిలిచే మానవత్వం...తెలుగదనం ఉట్టిపడే నిలువెత్తు నిండైన విగ్రహ రూపం...ఇది ఉప్పాల రాంప్రసాద్ వ్యక్తిత్వం. అందుకే ఆయన మన మధ్య లేకున్నా ఆయన జ్ఞాపకాలు మాత్రం వీడటంలేదు. ఆయనకు ఘనంగా నివాళు లర్పించేలా గురువారం పెడనలో పెద్దఎత్తున సంస్మరణ సభ నిర్వహిస్తున్నారు. పెడన మార్కెట్ యార్డులో ఆయన కుటుంబ సభ్యులు రాంప్రసాద్ పెద్ద ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై రాంప్రసాద్‌కు ఘన నివాళులర్పించనున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే రాంప్రసాద్ ఇంటికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి నేనున్నానంటూ భరోసా ఇచ్చిన విషయం విధితమే. రాంప్రసాద్ చనిపోయిన మరునాడే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా హెలిక్యాప్టర్‌తో కష్ణాపురం గ్రామానికి రావడం నిజంగా ఆ కుటుంబానికి ఇచ్చిన ప్రాధాన్యతకు అద్దం పడుతోందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాంప్రసాద్ మతి చెందిన రోజు నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీలకతీతంగా అనేక మంది నేతలు, శ్రేణులు, ప్రజలు మీకు అండగా మేమున్నామంటూ ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఉప్పాల రాంప్రసాద్ (ఎస్ఆర్‌డీ) అంటే ఉమ్మడి కష్ణా జిల్లా రాజకీయాల్లో తెలియని వారు ఉండరు. భోళతనానికి మారుపేరైన ఆయన జీవితం మనకు ఎన్నో విషయాలను నేర్పుతుంది. కష్ణాజిల్లా కష్ణాపురం గ్రామంలో పుట్టి రాష్ట్రస్థాయి నేతగా ఎదిగిన రాంప్రసాద్ మంచి మనిషిగా అందరి మన్ననలు అందుకున్నారు. మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి మొదలైన ప్రస్థానం రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. జడ్‌పిటిసిగా రాజకీయ అరంగ్రేటం చేసిన రాంప్రసాద్ ఆ తర్వాత తన మరదలు రాజకుమారిని కూడా జడ్‌పిటిసిగా గెలిపించి పట్టు నిలుపుకున్నారు. టిడిపిలో కాగిత వెంకట్రావుకు వెన్నుదన్నుగా నిలిచిన ఆయన వైసిపి ఆవిర్భావంతో సీఎం వైఎస్ జగన్ వెంట నడిచారు. పార్టీకి తొలి నుంచి పెడన నియోజకవర్గంలో శక్తివంచన లేకుండా వెన్నుదన్నుగా నిలిచారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాలే వేదంగా నిత్యం శిరసావహించారు. 2014లో అధిష్టానం ఆదేశాలతో కైకలూరు నుంచి పోటీకి దిగి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 2019లో టికెట్ దక్కకపోయినప్పటికీ పార్టీ విజయానికి తన వంతు కృషి చేశారు. సీఎం వైఎస్ జగన్ సైతం రాంప్రసాద్ కుటుంబం పట్ల అదే ఆదరణ చూపారు. 2019లో అధికారం చేపట్టిన తర్వాత రాంప్రసాద్‌కు కష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్‌గా అవకాశం కల్పించారు. జనరల్ మహిళకు కేటాయించిన కష్ణా జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ పదవిని రాంప్రసాద్ కోడలు ఉప్పాల హారికా రాముకు సీఎం వైఎస్ జగన్ కట్టబెట్టారు. ఎమ్మెల్యే కావాలన్న రాంప్రసాద్ కోరిక తీరకుండానే మతి చెందడం బాధాకరం. ఆయన కుమారుడు రాము తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. రాంప్రసాద్ సోదరులు నెహ్రూ, వాసు ఇద్దరూ అన్నకు చివరి వరకు చేదోడు వాదోడుగా ఉన్న తీరు తెలిసిన వారెవరైనా వారి అనుబంధాన్ని మెచ్చుకోకుండా ఉండలేరు. ఉప్పాల రాంప్రసాద్‌ను ఆయన కుటుంబంతోపాటు అనుచర వర్గమంతా కూడా అభిమానంతో పిలుచుకునే పెద్దాయన.. ఇక లేరు అనే వాస్తవాన్ని జీర్ణించుకోవడం వారి వల్ల కావడంలేదు.

మున్సిపల్ కార్మికుల ర్యాలీ

పెనమలూరు : జూలై 10వ తేదీన సమ్మెకు వెళ్తున్న సందర్భంగా ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరుతూ వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కార్మికులు పోరంకి సెంటర్ నుండి తాడిగడప సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీని ఉద్దేశించి సిఐటియు పెనమలూరు మండల ఉపాధ్యక్షులు ఎస్‌కె.మస్తాన్‌వలి మాట్లాడుతూ కమిషనర్ కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా స్పందించాలని, లేనిపక్షంలో 10 నుండి కార్మికులందరూ సమ్మెబాట పడతారని హెచ్చరించారు. వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ యూనియన్ అధ్యక్షురాలు యలమల సరళ మాట్లాడుతూ కార్మికులందరూ ఐకమత్యంతో సమస్యలపై పోరాటం చేయాలన్నారు. సిఐటియు పెనమలూరు మండల అధ్యక్షురాలు లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మిక సమస్యలు పరిష్కరించాలని మూడు తఫాలుగా కమిషనర్‌ను కలిసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి పేర్లు మధిర ఏడుకొండలు. నరసయ్య. ఇందిరా. బుజ్జులు. జోజి మేరీ దుర్గారావు. పద్మ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : అసంఘటిత కార్మికులకు హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు బుధవారం నగరంలోని రాజీవ్ నగర్ వడ్డెర కాలనీలో జరిగింది. దళిత బహుజన రిసోర్స్ సెంటర్, ఇండియా లేబర్ లైన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో మట్టి పని, భవన నిర్మాణ కార్మికులు, పొలం పని, ఇతర హెల్పెర్స్ కార్మికులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సచివాలయ అడ్మిన్ అనూష మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక చట్టాలు, ప్రభుత్వ పథకాలు వివరించారు. లేబర్ లైన్ కోఆర్డినేటర్ మాధవ రావు, మహిళా పోలీస్ మహాలక్ష్మి, లేబర్ లైన్ ఫీల్డ్ మోబిలిసర్ సురేష్, విజయవాడ ఫీల్డ్ మోబిలిసర్ ఈశ్వర్ తదితరులు మాట్లాడారు.

చందర్లపాడు రెవెన్యూ కార్యాలయంపై ఎసిబి దాడులు

ప్రజాశక్తి - చందర్లపాడు : డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏసిబి 14400 కాల్ సెంటర్, ఏసిబి యాప్ ద్వారా అవినీతి అధికారిపై వచ్చిన ఫిర్యాదులతో ఎన్‌టిఆర్ జిల్లా చందర్లపాడు మండల రెవిన్యూ కార్యాలయంపై బుధవారం ఎసిబి అధికారులు దాడులు జరిపారు. విజయవాడ కరెన్సీ నగర్‌కు చెందిన బాధితుడు పాపోలు శ్రీనివాస్ కు చెందిన 8 సెంట్ల ఖాళీ స్థలానికి సంబంధించి స్వాధీన పత్రం కోసం చేసిన దరఖాస్తును ప్రాసెస్ చేసేందుకు విఆర్ఓ వడ్లమూడి వెంకట నరసింహారావు రూ.13 వేలు లంచంగా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ముందుగా రూ.4 వేలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీనిపైన కేసు నమోదు చేసుకున్న అధికారులు దాడి చేశారు.

యుపిఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్/విజయవాడ : యుపిఎస్‌సి నిర్వహించే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షా కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు అధికారులను ఆదేశించారు. జూలై 2వ తేదీన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 2వ తేదీ ఉదయం 9.30 నుండి 11:30 వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్,అకౌంట్స్ ఆఫీసర్ పరీక్ష, మధ్యాహ్న 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షకు 7,890 మంది, అసిస్టెంట్ ప్రోవిడెంట్ ఫండ్ కమిషనర్ పరీక్షకు 7,955 మంది హాజరుకానున్నారు.

దస్తావేజులు పోయినవి

వ్యవసాయం భూమి యొక్క డాక్యుమెంట్ నంబరు 2189 ఆఫ్ 1919, పోతేపల్లి గ్రామం, మచిలీపట్నం మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ సంబంధించిన రిజిస్టర్డ్ ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. పైన పేర్కొన్న దస్తావేజులు మా క్లైంట్ మాదిరెడ్డి నరేంద్ర కుమార్ సన్ ఆఫ్ వెంకట నాగేంద్ర కుమార్, డోర్ నంబరు 1/4, చికటివారిపాలెం, పోతేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి సంబంధించినవి. ఏప్రిల్ 17 వ తేదీ 2023 న మాదిరెడ్డి నరేంద్ర కుమార్ తన ద్విచక్ర వాహనంపై మచిలీపట్నంకు ప్రయాణ మార్గ మధ్యలో ఒరిజినల్ దస్తావేజులు జారీ పడిపోవటం జరిగింది. ఎవరైనా పైన పేర్కొన్న దస్తావేజులు ఎవరికైనా దొరికినా లేక ఎవరి స్వాధీనంలో ఉన్నా వాటిని పైన తెలిపిన అడ్రస్సుకు అందించాలని అభ్యర్ధించటమైనది.

అడ్వకేట్స్,
డి. మధు నాగరాజు బిఎస్సీ,, ఎల్.ఎల్.బి
ఎం. రామదాసు ఎం ఏ.,బిఎల్.
సుల్తాన్ నగరం, మచిలీపట్నం.

మొదటి పేజీ తరువాయి

ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత విద్యుత్‌లో కోత

తగ్గింది. కుల ధృవీకరణ పత్రాలను సమర్పించిన కొందరికి ఉచిత విద్యుత్‌ను పునరుద్ధరించింది. ధృవీకరణ పత్రాలు సమర్పిం చినా మరికొందరు పేద ఎస్‌సి, ఎస్‌టిలకు ఇప్పటికీ ఈ పథకాన్ని పునరుద్ధరించలేదు. మచిలీపట్నం 50వ డివిజన్ పంబలగూడెంలోని ఎస్‌సి సామాజికవర్గానికి చెందిన 10 కుటుంబాలు కుల ధృవీకరణ పత్రాలు సమర్పించినా ఉచిత విద్యుత్ అందని ద్రాక్షగానే మారింది. జిల్లావ్యాప్తంగా రెండు వేలకుపైగా కుటుం బాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. దీంతో వారు 14 నెలలుగా సచివాలయాలు, విద్యుత్ సంస్థల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా పథకం వర్తించక ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలు బిల్లులు చెల్లించాల్సి వస్తోంది.

పేరు మార్చుకోవాలంటున్నారు
సిహెచ్ నిరీష, పంబలగూడెం, మచిలీపట్నం

ఎస్‌సి కాలనీలో ఉన్నవారికి మాత్రమే ఉచిత విద్యుత్ అని మాకు ఇవ్వకుండా ఆపేశారు. పునరుద్ధరించాలని కోరుతుంటే మీటరు మీ పేరుతో మార్చుకోవాలని చెబుతున్నారు. అత్త రాములమ్మ పేరుతో కరెంటు మీటరుంది. ఆమె ఎస్‌సినే. కానీ ఆమె ఇప్పుడు లేరు. ఉచిత కరెంటు అడుగుతుంటే కొర్రీ పెడుతున్నారు. ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదు. మే బిల్లు రూ.800పైగా కట్టాల్సి వచ్చింది.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

సిఎం జగన్ ఉన్నత వర్గాల పిల్లలకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారనీ అన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారి త్వరలో 6 లైన్ల రహదారిగా అభివద్ధి కానుందన్నారు. కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రైవేటు కాన్వెంట్లు, కార్పొరేట్ పాఠశాలల్లో ఉండే సౌకర్యాల కంటే మించిన సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు, అవనిగడ్డ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, ఉప విద్యాశాఖ అధికారి యువి సుబ్బారావు, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, జడ్పిటిసి కూనపరెడ్డి స్వరూప రాణి, సర్పంచ్ కే.కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు చదువే మార్గదర్శకం : కలెక్టర్ డిల్లీరావు

విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన అమ్మఒడి కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొని 1 లక్ష 70 వేల 587 మంది తల్లుల ఖాతాల్లో 255 కోట్ల 88 లక్షల 5 వేల రూపాయలను నాలుగో విడతగా జమ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు బెల్లం దుర్గ, ఆవుతూ శ్రీ శైలజారెడ్డి, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సంపత్ విజిత, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గౌస్‌మొహిద్దీన్ కార్పొరేషన్ల చైర్మన్లు టి.శ్రీకాంత్, యం.శివరామకృష్ణ, కె.గీతాంజలి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమలపూర్ణమ్మ, జిల్లా విద్యాధికారి సివి రేణుక పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఒకటో తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులు చదువు మధ్యలో మానివేయకుండా ప్రతి పేద విద్యార్థి తల్లుల ఖాతాలకు ఏడాదికి రూ.15 వేలను రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈనెల 31వ తేదీ నుండి జూలై 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలోని పాఠశాలలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన ప్రవేశాలు

కృష్ణాజిల్లాలో 1200 ఎస్‌జిటి పోస్టులు రద్దయ్యాయి. వీటికితోడు 40 పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయ పోస్టులు ఖాళీ అయ్యాయి. ఇలా విద్యా సంవత్సరం మొదట్లోనే గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చేందుకు తల్లిదండ్రులు వెనుకంజ వేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నూతన విద్యా విధానాలు ప్రైవేట్ విద్యా వ్యవస్థకు కలిసొచ్చింది. ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగినట్లు తెలుస్తోంది.

శ్రీయుత 1వ అదనపు జిల్లాజడ్జి, ఒంగోలు వారి కోర్టులో

M.V.O.P. No. 184/2021

షేక్ అమర్‌బాబు S/o మస్తాన్, ఒంగోలు,
ప్రకాశం జిల్లా, ... పిటిషనర్/ వాది
Vs
చింతల రాంబాబు మరియు ఇతరులు
.... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు..

నోటీసు

To,
జి.వెంకటేశ్వర రావు తండ్రి దుర్గారావు.
డోర్ నెంబర్ 1-172,జూపూడి గ్రామము,
ఇబ్రహీంపట్నం మండలము, కృష్ణా జిల్లా,ఆం.ప్ర.,

పై నంబరుగల దావాలో మీరు ప్రతివాదులుగా ఉన్నారు. అనేక పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసు తెలియపర్చుడమైనది. కావున మీరు తేదీ. 06-7-2023 న ఉదయం 10 గం.30 ని.లకు పైకోర్టులో స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియచేయుట మైనది..

// కోర్టువారి ఉత్తర్వులతో //

తేది: 28-6-2023
ఒంగోలు
ఇట్లు
G. బాలాజీరావు
వాది తరుపు అడ్వొకేట్,
ఒంగోలు

శ్రీ జ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్ర సాంకేతిక విద్యామండలి 2022-2023 విద్యాసంవత్సరానికి విడుదల చేసిన పాలిటెక్నిక్ 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగాల్లో కలవపాముల శ్రీ జ్యోతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో సీహెచ్ నాగబాబు 97 శాతం, డి.యోగేశ్వర్ 96 శాతం, టి.అంజనేయులు 94 శాతం మార్కులు సాధించారు. మెకానికల్ ఇంజనీరింగ్ డి.విష్ణువర్ధన్ 96 శాతం, ఇ.నరేంద్ర 95 శాతం, ఎం.బాలమనోజ్ 94 శాతం మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఆటోమొబైల్ ఇంజనీరింగ్ డి.తేజశ్ 94 శాతం, ఎస్.దుర్గదేనేష్వర్ 93 శాతం, పి.మంజునాథరెడ్డి 92 శాతం మార్కులతో అగ్రభాగాన నిలిచారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పి.వంశీకృష్ణ అన్ని విభాగాల శాఖాధిపతులు అభినందించారు.

ఇన్నర్‌వీల్ క్లబ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఇన్నర్‌వీల్ క్లబ్ ఉయ్యూరు నూతన కార్యవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా నర్రా

నగదు బహుమతులు అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

సుధారాణి, అన్నే రాణి ప్రమాణస్వీకారం చేశారు. రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ చొప్పరపు వాణి నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులను నూతన కార్యవర్గం చేతుల మీదుగా అందజేశారు. గతేడాది ఇంటర్మీడియట్లో 945 మార్కులు సాధించిన షాహినబేగం, పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వీరంకి వెంకటేశ్వరరావుకు ఒక్కొక్కరికి రూ. 5వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతిగా సుధారాణి, అన్నేరాణి, దాసరి సుష్మ అందజేశారు. రోటరీక్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ అనీస్ తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ

ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన 1వ రాష్ట్ర అంతర్ జిల్లాల బాలుర బాస్కెట్‌బాల్ పోటీల్లో స్టేడియం చెందిన క్రీడాకారులు పాల్గొని విజయం సాధించడం అభినందనీయమని ఎన్‌టిఆర్ కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ చెప్పారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్

స్టేడియంలో బాస్కెట్‌బాల్ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొగ్గవరపు తిరపతయ్య, రాజీవ్‌కుమార్ జీవవత్, దొప్పలపూడి రవికుమార్, చింతా రఘుబాబు, కోచ్ మల్లికార్జునరావు, మేనేజర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తొలి ఏకాదశి వేడుక

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో బుధవారం తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలి (శయన) ఏకాదశి పండుగ విశిష్టతను స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పండుగ విశిష్టత ఉట్టిపడేలా విద్యార్థులు పలు కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ ప్రశంసించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : సింహాద్రి

ప్రజాశక్తి-చల్లపల్లి

అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని సచివాలయాల్లో బుధవారం

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సింహాద్రి రమేష్‌బాబు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 95.5 శాతం నెరవేర్చారన్నారు. విపక్ష పార్టీలు ఎన్ని ఏకమైనా సిఎం జగన్మోహన్ రెడ్డిని ఓడించటం వారి తరంకాదన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని తరగతుల వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ముందుగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ తీసివేశారని, మంజూరైన గృహాలకు బిల్లులు చెల్లించలేదని, విద్యుత్ బిల్లు అధికంగా వస్తున్నాయని కొందరు ప్రశ్నించగా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరి ఉమా, ఎంపిటిసి సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, నూకల వెంకటేశ్వరరావు, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నజీరాన, జె సి ఎస్ మండల కన్వీనర్ యద్ద జగదీష్, వైసిపి నాయకులు, బొందలపాటి లక్ష్మి తుమ్మల వెంకటేశ్వరరావు, మాజేరుపిఎసిఎస్ చైర్పర్సన్ అర్జా శివ శంకర్,ఏఎంసి డైరెక్టర్ మోత్కూరు కొండలు, నాని ఈవో ఆర్ డి బూరెపల్లి అశోక్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, గృహ నిర్మాణ సంస్థ ఏఈ మట్టా అరుణ్ కుమారి, చల్లపల్లి ఎస్సై సిహెచ్ చినబాబు, లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి ఆకుల సాంబశివరావు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పాల రాంప్రసాద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు

స్వయం కృషితో ఉన్నత స్థాయికి ఎదిగి రాజకీయాలతోను స్వచ్ఛంద సేవతోను సమాజానికి మేలు చేసిన మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కీర్తిశేషులు ఉప్పాల రాంప్రసాద్ ధన్యజీవి అని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులపాటి రామచంద్రరావు అన్నారు. ప్రముఖ బీసీ నాయకులు, డిసిఎంఎస్

ఉయ్యూరులో

మాజీ చైర్మన్ ఉప్పాల రాంప్రసాద్ సంస్మరణ సభ ఉయ్యూరులో మాజీ జెడ్పీటీసీ సభ్యులు రాజులపాటి రామచంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక గాయత్రి కాంప్లెక్స్‌లో బుధవారం నిర్వహించారు. కుమారుడు ఉప్పాల రాము, కోడలు కృష్ణాజిల్లా జెడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక దంపతులు రాంప్రసాద్ ఆశయాలు మేరకు బడుగు వర్గాలకు అండగా నిలుస్తున్నారన్నారు. 17వార్డ్ కౌన్సిలర్ రాజులపాటి నాగేంద్రప్రసాద్ (చిన్ని),16వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ జంపాన పూర్ణిమ, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎండి.ఆసిఫ్, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్, గురజాడ పిఎసిఎస్ చైర్‌పర్సన్ బొర్రా చినబాబు, బిసి నాయకులు పి.వి.కుమార్, మహిళా స్ఫూర్తి అధ్యక్షురాలు పడమట భువనేశ్వరి, మహిళా సంఘం నాయకులు పి.నాగమల్లేశ్వరి, వైసిపి ఎస్సీ విభాగం నాయకులు వల్లూరు కళాధర్, అధ్యాపకులు జంపాన శ్రీనివాసరావు, టిడిపి బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, ఉయ్యూరు ఎఎంసి డైరెక్టర్ ఆరేపల్లి నాగరాజు, వైసిపి యూత్ నాయకులు మూరాల వెంకటేశ్వరరావు (అయ్యా), ఉయ్యూరు గౌడ రామాలయం చైర్మన్ చలపాటి రామాంజనేయులు (రాము), కాకర్ల వెంకట రమణ, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, ఆరేపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. మొవ్వ : స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగి ప్రజల హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించిన మహోన్నత వ్యక్తి దివంగత నేత ఉప్పాల రామ్ ప్రసాద్ అని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం మొవ్వ మండలం కూచిపూడిలో ఉప్పాల రామ్ ప్రసాద్ సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపిపి కొండేటి ఇందిర ,ఉప్పాల రామ్ ప్రసాద్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో

జగనన్న హౌసింగ్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ

పరిశీలిస్తున్న సూర్యనారాయణ

గుడివాడ రూరల్ మండలంలోని మల్లయ్యపాలెం జగనన్న హౌసింగ్ లేఔట్‌ను కృష్ణాజిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ గొర్లె సూర్యనారాయణ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాలు టార్గెట్ పూర్తి చేసే విధంగా ఇప్పటికే రూఫ్ లెవెల్ వేసిన లబ్ధిదారులు త్వరితగతిన సెంట్రింగ్ పెట్టి శ్లాబ్ వేసేవిధంగా అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రామోజీనాయక్, హౌసింగ్ అర్బన్ ఏఇ సుబ్బారావు, బ్లాక్ ఇన్‌చార్జులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సిపిఎం కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల

కేంద్ర ప్రభుత్వం అక్రమ విద్యుత్ ఛార్జీల పెంపు విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వామపక్షాల పిలుపు మేరకు ఈ నెల 30న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఘంటసాల మండల పరిధిలోని చిట్టూర్పు గ్రామంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాకా రామచంద్రరావు, సిఐటియు నాయకులు మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు. మొవ్వ : దొడ్డిదారిన విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ సిపిఎం ఈనెల 30న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు కోరారు.రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు, సర్దుబాటు చార్జీలు పెంపుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 30వ తేదీన విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ రూపొందించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, మొవ్వ మండలం సిఐటియు నాయకులు ఏనుగు శ్రీనివాసరావు(కొండ) అనిల్, వేణు, పాండు రంగారావు, నాగరాజు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి : వామపక్షాల పిలుపుమేరకు విద్యుత్ ఛార్జీల పెంపు పెంపుదలను ప్రతిఘటిస్తూ ప్రతిఘటిస్తూ ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు విద్యుత్ వినియోగదారులకు పిలుపునిచ్చారు. బుధవారం కరపత్రాలను చల్లపల్లిలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దుబాటు చార్జీల విధానాన్ని రద్దు చేయాలని,ట్రూఅప్ సర్దు బాటు చార్జీలు వసూళ్లు నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టరాదనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు

ఘంటసాలలో

మొవ్వలో

చల్లపల్లిలో

చౌటపల్లిలో పైపులైన్‌కు శంకుస్థాపన

గుడివాడ : గుడివాడ రూరల్ మండలం చౌటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రూ.61.52 లక్షలతో పైపులైన్ల నిర్మాణానికి వైసీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ బుధవారం శంకుస్థాపన చేశారు. రూరల్ మండలంలోని చౌటపల్లిలోని పాత దళితవాడ, కొత్త దళితవాడ ప్రాంతాల్లో నూతనంగా జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పిడ్లబూఎస్ స్కీం ద్వారా పైప్ లైన్ పనులకు ఎంపీపీ గద్దె పుష్పరాణితో కలిసి భూషణ్ పనులు పారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గద్దె పుష్పరాణి, దుక్కిపాటి శశిభూషణ్ మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడంతో పాటు ప్రజల అభ్యున్నతికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) ప్రజలు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ అట్లూరి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లీశ్వరి, సర్పంచ్ వెలగలేటి రమ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నెలాఖరు వరకే వడ్డీ లేకుండా పన్ను చెల్లింపునకు అవకాశం

- కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ : ప్రస్తుత ఆర్థిక సంవత్స రానికి సంబంధించి ఆస్తి పన్ను వడ్డి లేకుండా చెల్లించడానికి ఈ నెలా ఖరు వరకు మాత్రమే అవకాశము ఉందని, పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులను సకాలములో చెల్లించాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... ప్రజల సదుపాయం కోసం నగరపాలక సంస్థ సర్కిల్స్ పరిధిలోని అన్ని క్యాష్ కౌంటర్లు శెలవు రోజు అయిన (బక్రీద్) గురువారం కూడా ఉదయం 10.30 నుంచి5.00 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. దీనిని గమనించి పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

భక్తి, త్యాగానికి ప్రతీక బక్రీద్ : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-విజయవాడ : బక్రీద్ పండుగ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... ప్రేమ, సహనం వంటి సద్గుణాల సందేశమే బక్రీద్ అని.. నమ్మిన సిద్ధాంతం కోసం చివరికి ప్రాణ త్యాగానికి సిద్ధపడిన దైవ ప్రవక్త హజరత్ ఇబ్రహీం జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శమన్నారు. భక్తిని, త్యాగ గుణాన్ని బక్రీద్ చాటి చెబుతుందని.. సన్మార్గంలో జీవనాన్ని కొనసాగించే సందేశాన్ని మానవాళికి అందిస్తుందని తెలిపారు. తమకు ఉన్న దాంట్లో ఇతరులకు పంచిపెట్టడం కంటే మించిన దాతత్వం లేదనే స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు.

నేడూ విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు: ఎస్ఇ

ప్రజాశక్తి-విజయవాడ : గురువారం సెలవు రోజు అయినప్పటికీ... జిల్లాలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యదా విధిగా పని చేస్తాయని ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఎ మురళిమోహన్ తెలిపారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... జిల్లాలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు పని చేస్తున్నందున సెలవు రోజు అయినప్పటికీ గురువారం నాడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చునని అన్నారు. విని యోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కెజిబివి పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - గంపలగూడెం : పదో తరగతి నుండి మరో ఆరేళ్లు కష్టపడి చదివితే మీ భవిష్యత్తు మారి తల్లిదండ్రుల ఆశ నెరవేరుతుందని గంపలగూడెం మండలం విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా ఉన్న కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేకించి పదవ తరగతి విద్యార్థులచే కొద్దిసేపు ముచ్చటించారు. వారి పరిస్థితిలను తెలుసుకున్న ఎంఈఓ మాట్లాడుతూ, పేదరికంలో ఉన్న మనమంతా కష్టపడితేనే భవిష్యత్తు అని తెలిపారు. దాదాపు గంటసేపు విద్యార్థులతో గడిపి మానసికొల్లాసాన్ని పెంచారు. అనంతరం నాడు నేడు పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు పటిష్టంగా ఉండాలని హెచ్ఎం మోక్షగుండం వెంకటలక్ష్మికి తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఐఎఎస్ ప్రొబేషనర్లు

ప్రజాశక్తి-విజయవాడ : కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావును ఐఎఎస్ ప్రొబేషనర్స్ (ఎపి క్యాడర్ అసిస్టెంట్ కలెక్టర్స్ అండర్ ట్రైనింగ్-2022 బ్యాంచ్) బుధవారం కలిశారు. ప్రొబేషనర్స్‌లో బి.స్మరణ్ రాజ్ (అనకాపల్లి జిల్లాకు అలాట్‌మెంట్), బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్ (విజయనగరం), సి.యశ్వంత్ కుమార్ రెడ్డి (తూర్పుగోదావరి), కల్పశ్రీ కే.ఆర్ (పల్నాడు), మంత్రి మౌర్య భరద్వాజ్ (వైఎస్సార్ జిల్లా), రాఘవేంద్ర మీనా (శ్రీకాకుళం), సౌర్య మన్ పటేల్ (ప్రకాశం), తిరుమణి శ్రీ పూజ (ఏలూరు), వి.సంజనా సింహా (ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు) ఉన్నారు. ప్రభుత్వసంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ లబ్దిదారునికి చేరువ చేస్తూ సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండాలని సూచిస్తూ ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. కలెక్టర్ డిల్లీరావు సూచన మేరకు యువ అధికారులు జిల్లాలో అమలు జరుగుతున్న పౌరసరఫరాల శాఖ పనితీరును పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. పర్యటన అనంతరం నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు, సబ్ కలెక్టర్ అదితి సింగ్, యువ ఐఎఎస్ అధికారులకు విధి నిర్వహణలో భాగంగా అనుసరించాల్సిన విధానాలను మార్గదర్శనం చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వివిధ దశలలో కార్డు దారులకు నిత్యావసర వస్తువులు చేరే విధానం, ఇందులో భాగంగా అందిస్తున్న నిత్యావసర సరుకుల స్టాక్‌పాయింట్ నుండి మొబైల్ డిస్పర్సింగ్ వాహనం ద్వారా లబ్దిదారులకు అందిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీ పై రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల పంపిణీ, ధాన్యం కొనుగోలు వంటి అంశాలను ఆసక్తిగా పరిశీలించి అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

30 కిలోల కణితి తొలగింపు

- అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ నందు 64 సంవత్సరాల మహిళా రోగికి 30కేజీల పెద్ద కణితి అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి తొలగించినట్లు ఆసుపత్రి సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ విజయ్ కోడూరి తెలిపారు. హాస్పటల్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెట్రోపెరిటో ఒనియల్ లైపోసార్కోమా అనే సర్జరీ ద్వారా కణితిని బయటకు తీసినట్లు తెలిపారు. లైపో సార్కోమా అనేది కొవ్వు కణాలలో ఉత్పన్నమయ్యే క్యాన్సర్ యొక్క అరుదైన ,కణితి అన్నారు. తమ ఆసుపత్రి డాక్టర్ల బృందం నైపుణ్యం, అంకితభావం వలన విజయవంతంగాశస్త్ర చికిత్సను నిర్వహించినట్లు తెలిపారు. పునరావృతమయ్యే ప్రమాదం లేకుండా అత్యంత ఖచ్చితత్వంతో రోగిని ప్రాధాన్యత ఇస్తూ చికిత్స నిర్వహించామన్నారు. తమ ఆసుత్రిలోని అంతర్జాతీయ స్థాయి వైద్య పరికరాల వల్లనే విజయవంతమైందని అన్నారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం : ఎసిపి

ప్రజాశక్తి-తిరువూరు : హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, రహదారి భద్రత మన జీవితాలకు రక్షణ అని అసిస్టెంట్ పోలీస్ కమిషన్ మారగాని రమేష్ అన్నారు. తిరువూరు పట్టణంలో శ్రీరస్తు కన్వెన్షన్ నుంచి బైపాస్ ఆంజనేయస్వామి దేవాలయం వరకు హెల్మెట్ పై అవగహన కల్పిస్తూ పోలీసులు 300 మందితో హెల్మెట్ ధరించి నిర్వహించిన బైక్ ర్యాలీని ఎసిపి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా చాలావరకు రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వలనే జరుగుతున్నాయని, కేవలం మోటార్ వాహన చట్టంలోని నిబంధనల కోస మో లేక పోలీసులు వేసే జరిమానాల నుంచి తప్పించుకోవటం కోసమో హెల్మెట్‌ను ధరించడం కాకుండా మన భద్రత కోసం, డ్రైవింగ్ సమయంలో మన కుటుంబాలను గుర్తు చేసుకోవా లని తెలిపారు. బాధ్యతాయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివా రించవచ్చునని అన్నారు. తప్పనిసరి గా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తిరువూరు సిఐ రుద్ర రాజు భీమరాజు కోరారు. ఈకార్యక్ర మంలో మైలవరం సిఐ మోహన్ రెడ్డి, తిరువూరు డివిజన్ కి చెందిన ఎస్ఐ లు ఏఎస్సైలు కానిస్టేబుళ్ళు ,మహిళా పోలీసులు, కాలేజీ విద్యార్థిని, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

బి2సి వ్యాపారంలోకి అపర్ణ ఎంటర్‌ప్రైజెస్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బిల్డింగ్ మెటీరియల్ పరిశ్రమలో ప్రముఖసంస్థ అపర్ణ ఎంటర్ ప్రైజెస్ సంస్థ బి2సి వ్యాపారంలోకి ప్రవేశిస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపార. కంపెనీ అవట్‌లెట్ల మొదటిసారిగా చెన్నయ్‌లో ప్రారంభించడం ద్వారా బి2సి వ్యాపారంలోకి ప్రవేశించినట్లయిందని తెలిపారు. ఈఆర్థిక సంవత్సరంలో 5 రాష్ట్రాల్లో 20స్టోర్లన ప్రారంభిస్తున్నామని తెలిపారు. కంపెనీ యాజమాన్య నిర్వహణలోని అవుట్‌లెట్లు , టైల్స్, యపివిసి అల్యూమినియం తలుపలు, కిటికీలతో పాట టైల్ విభాగంలో అనేక రకాలైన ఉత్పత్తులు ఉన్నాయని తెలిపారు. గత 27 సంవత్సరాలగా అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ బి2బి విభాగంలో బిల్డింగ్ మెటీరియల్స్ వ్యాపారంలో అభివృద్ధి చెందిందన్నారు. 2025 నాటికి 50 స్టోర్లను విస్తరించే లక్ష్యంగా పనిచేస్తున్నట్ల తెలిపారు.

స్పర్శలేని మచ్చలను అశ్రద్ధ చేయొద్దు

ప్రజాశక్తి- తిరువూరు : చర్మంపై స్పర్శ, నొప్పి, దురద లేకుండా ఉన్న మచ్చలను అశ్రద్ధ చేయవద్దని తిరువూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ క్లినిక్ మెడికల్ అధికారి డాక్టర్ ఎం. కపారా ణి అన్నారు. మండలంలోని గ్రామ, వా ర్డు సచివాలయాల పరిధిలో వైద్యారో గ్య సిబ్బంది బుధవారం లెప్రసి వ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే నిర్వహించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్య క్రమంలో చేపట్టిన లెప్రసి సర్వే వేగవం తం చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ఆరోగ్య సిబ్బంది, కార్యదర్శలు, ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి స్పర్శలేని మచ్చలు ఉన్నవారి వివరాలు నమోదు చేశారు. చర్మంపై ఎర్రని లేదా రాగిరంగు మచ్చలు, తిమ్మిర్లు, నొప్పి తెలియని గాయాలు, చర్మంపై బుడిపెలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలో ని ప్రభుత్వాసుపత్రిలో సంప్రదించాలని కపారాణి సూచించారు. యూ పీ హెచ్ హెల్త్ సూపర్ వైజర్ కే రవి, హెల్త్ విజిటర్ కే పద్మావతి పర్యవేక్షించారు.

విద్యార్థినిని సన్మానిస్తున్న యాజమాన్యం

ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల గొట్టుముక్కల రోడ్డు లో గల విజయ రాణి పాఠశాలకు చెందిన విద్యార్థిని కొండూరు స్మైలీ ఆసియా ఉమెన్ అండర్ 15 సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్‌లో ఇండియా జట్టు తరపున ఆడి బెస్ట్ ప్లేయర్ అవార్డు గెలుచుకుందని పాఠశాల ప్రిన్సిపల్ క్రీస్తు రాణి తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో స్మైలీని దశాలువాతో ఆమె సన్మానించారు. పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. క్రీడలు శారీరక మానసిక దఢత్వానికి ఎంతో దోహదపడతాయని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఆశయాలు కనుగొనంగా క్రమశిక్షణతో మెలుగుతూ చదువుపట్ల ఆసక్తితో ప్రతిభ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.